క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రేగొండ(కొత్తపల్లిగోరి): రేగొండ, కొత్తపల్లిగోరి మండలాల పరిధిలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ కనకయ్య శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సబ్ స్టేషన్‌లో సాంకేతిక మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. మండల పరిధిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించాలని కోరారు.

వెంకటాపురం(కె)లో..

వెంకటాపురం(కె): మండలంలో నేడు(శనివారం) విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్‌శాఖ ఏఈ సునీల్ శుకరవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్, సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేయనున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

సన్మానం



భూపాలపల్లి రూరల్: జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోతు హుస్సేన్ నాయక్‌ను శుక్రవారం సేవాలాల్ సేన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు పుష్పగుచ్ఛం అందించి, శాలు వాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య సురేష్‌నాయక్, రాష్ట్ర విద్యార్థి నాయకులు గుగులోతు సంతోష్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి వాలునాయక్, ప్రధాన కా ర్యదర్శి రూప్‌సింగ్ నాయక్, కొర్ర రఘురాం, నంగా వత్ రాజేందర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేయాలి

ఏటూరునాగారం: గిరిజన ప్రాథమిక ఆశ్రమ పాఠశాలు, ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్‌ఓ ప్లాంట్‌లను ఏర్పాటు చేసి గిరిజన విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడాలని తుడుందెబ్బ జిల్లా నాయకుడు పులిశె బాలకృష్ణ అన్నారు. ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలో ఆర్‌ఓ ప్లాంట్ సరిగా పనిచేయడం లేదని, అలాగే నూతనంగా ప్రాథమిక గిరిజన పాఠశాలలో సైతం ఏర్పాటు చేస్తే పిల్లల ఆరోగ్యాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. వర్షాకాలంలో పిల్లలు అనారోగ్యాల బారిన పడకుండా ఉండాలంటే నీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరారు.

పరామర్శ



టేకుమట్ల: మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సీనియర్ హమాలీ కార్మికుడు మారెపెల్లి మొండయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని హౌసింగ్ కార్పోరేషన్ ఈఈ రవీందర్‌రావు శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట హౌసింగ్ కార్పోరేషన్ వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ ఉన్నారు.

సెంట్రల్ లైటింగ్‌కు అడుగులు!

నెరవేరనున్న ఏజెన్సీవాసుల కల



ఏటూరునాగారంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్న ప్రదేశం

ఏటూరునాగారం: రెవెన్యూ డివిజన్‌గా ఏర్పడిన ఏటూరునాగారానికి సెంట్రల్ లైలింగ్ సిస్టమ్ వచ్చే అవకాశాలు అతి దగ్గరలో ఉన్నాయి. ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ మేరకు దృష్టి పెట్టినట్లు సమాచారం. 2020లో అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూ.4కోట్లతో ఆర్‌అండ్‌బీశాఖ ద్వారా 50 ఫీట్ల రోడ్డు నిర్మాణం చేపట్టారు. 600ల మీటర్ల ముగురు కాల్వ, రోడ్డు మధ్యలో డీవైడర్లను నిర్మించి సెంట్రల్ లైటింగ్‌కు డబ్బులు లేవని అప్పటి కాంట్రాక్ట్ చేతులు ఎత్తేశాడు. దాంతో డివైడర్స్‌లో గ్రామ పంచాయతీ అధికారులు సెంట్రల్ లైటింగ్‌కు కావాల్సిన స్థలాన్ని ఒదిలేసి మొక్కలను నాటారు. ములుగు, జంగాలపల్లి, మచ్చాపూర్, చల్వాయి, గోవిందరావుపేట ప్రాంతాల్లో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు అయినప్పటికీ ఏటూరునాగారంలో కాలేదు. ఏటూరునాగారం కేంద్ర బిందువుగా ఉండడంతో పాటు వాజేడు, వెంకటాపురం(కె), కన్నాయిగూడెం మండలాలకు వ్యాపారం, వైద్యం, విద్యతోపాటు మార్కెటింగ్ జోరుగా సాగుతుంది. సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏజెన్సీ ప్రజల కల కావడంతో దానిని నెరవేర్చేందుకు మంత్రి సీతక్క అడుగులు వేస్తున్నట్లు తెలుస్తుంది. ఇన్నాళ్లు పార్లమెంట్ ఎన్నికల కోడ్ ఉండడం వల్ల ఆ దిశగా అడుగులు పడలేదు. అంతేకాకుండా ఇప్పుడు మహబుబాబాద్ ఎంపీ బలరాంనాయక్ కూడా రెవెన్యూ డివిజన్ అభివృద్ధిలో భాగస్వామ్యం కానున్నారు. ఏటూరునాగారం ద్వితీయ కాంగ్రెస్ పార్టీ నాయకుల చొరవతో ఈ సెంట్రల్ లైటింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేయాలని, అందుకు నేడు, రేపో శంకుస్థాపన కూడా చేసే అవకాశం ఉందని ఆ పార్టీ నాయకులు తెలుపుతున్నారు.

సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి



ఏటూరునాగారం ఐదు కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఇంత పెద్ద గ్రామానికి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ లేక తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. రోడ్డు వెంట వాహనాలు నిలపడం, ఇళ్ల నిర్మాణాలు చేపట్టే వారు రోడ్డుపైనే సామగ్రి వేయడంతో లైటింగ్ లేక కనిపించకపోవడం వల్ల వాహనదారులు వాటికి ఢీకొని కిందపడుతున్నారు. ప్రమాదాలను నివారించేందుకు సెంట్రల్ లైటింగ్‌ను వెంటనే ఏర్పాటు చేయాలి.

-అందె రాజేష్

ముమ్మరంగా వాహనాల తనిఖీ



కారును తనిఖీ చేస్తున్న ఎస్సై వెంకటేశ్వరరావు



వాహనదారుడితో మాట్లాడుతున్న ఎస్సై రమేశ్

వాజేడు: మండల పరిధిలోని చెరుకూరు వద్ద జాతీయ రహదారిపై వాజేడు ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. మండల పరిధిలోని చంద్రుపట్ల క్రాస్, టేకుల గుడెం గ్రామాల వద్ద జాతీయ రహదారిపై పేరూరు ఎస్సై రమేశ్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు ప్రయాణికుల బ్యాగులను సోదాలు చేశారు. ప్రయాణికులు వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు కొత్త వ్యక్తులు, అపరిచితులు, అనుమానితులు తారస పడితే సమాచారం ఇవ్వాలని వాహనదారులను ఆదేశించారు.

సమాచారం అందించాలి

మహాముత్తారం: మావోయిస్టులు గ్రామాల్లోకి వస్తే సమాచారం అందించాలని పోలీసులు గ్రామస్తులకు సూచించారు. శుక్రవారం మహాముత్తారం మండలంలోని రెడ్డిపల్లి, కనుకునూర్, సింగంపల్లి, యత్నారం, పెగడపల్లి, బోర్లగూడెం, సింగారం గ్రామాల్లో మావోయిస్టు అగ్రనాయకుల ఫొటోలతో ముద్రించిన వాల్‌పోస్టర్లను ఆయా గ్రామాల్లో అంటించి వారి సమాచారం ఇస్తే తగిన బహుమతి ఇస్తామని గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సమాచారం తెలిసిన వారు 100కు డయల్ చేయాలని కోరారు. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మహాముత్తారం ఎస్సై మహేందర్‌కుమార్, సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.

క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యం



మాట్లాడుతున్న హిమబిందు

రేగొండ: క్షయ వ్యాధి నిర్మూలనే లక్ష్యంగా తొలిసారిగా 18 ఏళ్లు పైబడినవారికి బీసీజీ టీకా అందించనున్నట్లు మండల వైద్యాధికారిణి హిమబిందు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశకార్యకర్తలు, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్లు, వైద్య ఆరోగ్య సిబ్బందికి వయోజన బీసీజీ వ్యాక్సిన్ గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటి వరకు పిల్లలకు బీసీజీ వ్యాక్సిన్ ఇస్తుండగా 2025 నాటికి క్షయ నిర్మూలనే లక్ష్యంగా 18 ఏళ్లు పైబడిన వారికి ఇవ్వనున్నట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులతో సన్నితంగా ఉన్నవారు, గత ఐదు సంవత్సరాలుగా క్షయ వ్యాధిగ్రస్తులున్న ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులకు కూడా టీకా ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆశ కార్యకర్తలు ఇంటింటి సర్వే ఆధారంగా అర్హుల జాబితా గుర్తించి జూన్ 30లోపు జాబితా అందజేయాలని పేర్కొన్నారు.

యాంత్రీకరణను సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మహేష్

టేకుమట్ల: వ్యవసాయ రంగంలో రైతులు యాంత్రీకరణను సద్వినియోగం చేసుకోవాలని అరుణాచల ఆగ్రోస్ ఏజెన్సీ డీలర్ రాదండి మహేష్ అన్నారు. మండల కేంద్రంలోని వ్యవసాయ యాంత్రిక పరికరాల స్టోర్‌లో శుక్రవారం పరికరాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం వ్యవసాయంలో కూలీల కొరత ఎక్కువగా ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పంట పొలాల్లో కలుపు తీతకు యంత్రాలను వినియోగించుకుని పెట్టుబడిని ఆదా చేసుకోవాలన్నారు. కలుపు తీతకు పవర్ టిల్లర్, దుక్కులు దున్నేందుకు పవర్ వీడర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున రైతులు యాంత్రికతో వ్యవసాయాన్ని చేయడం వల్ల నగదుతో పాటు సమయం ఆదా అవుతుందన్నారు.

మావోయిస్టులకు సహకరించొద్దు



మాట్లాడుతున్న ఎస్సై రమేశ్

వాజేడు: ప్రజలు మావోయిస్టులకు సహకరించొద్దని పేరూరు ఎస్సై గొర్ల రమేశ్ కోరారు. మండల పరిధిలోని టేకులగూడెం గ్రామంలో శుక్రవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో ఆయన మాట్లాడుతూ.. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటున్న విప్లవ పార్టీలకు ప్రజలు సహకరించవద్దన్నారు. మావోయిస్టుల మూలంగా ప్రజలకు నష్టమే తప్ప ఏ విధమైన లాభం లేదన్నారు. గ్రామ పరిసరాల్లో ఎవరైన అనుమానితులు, కొత్త వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు



మొగుళ్లపల్లి: మొట్లపల్లిలో బడిబాట కార్యక్రమంలో ఉపాధ్యాయులు



మల్హర్‌లో..

మొగుళ్లపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉన్నాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్ కుమారస్వామి అన్నారు. శుక్రవారం మొట్లపల్లి గ్రామంలో రెండో రోజు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. మొట్లపల్లి పాఠశాలలో వంద శాతం ఉత్తీర్ణతతో పాటు వివిధ కాంపిటీటివ్ పరీక్షల్లో విజయాలు సాధిస్తున్నారని, ఎస్‌సీసీలోను, ఆటల్లోను రాష్ట్ర జాతీయ స్థాయిలో ప్రతిభను చూపుతున్నారన్నారు. అనుభవజ్ఞులు, అంకితభావం గల ఉపాధ్యాయులు ఉన్నారని పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్: బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని తాడిచర్ల జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం గ్రామంలో ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మల్క భాస్కర్‌రావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని అన్నారు. బడిబాటలో చిన్నారుల తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించనున్నట్లు పేర్కొన్నారు. బడి ఈడు పిల్లలను పనులకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని పిల్లల తల్లిదండ్రులను కోరారు. చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకరావడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని తలపెట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమారస్వామి, తిరుపతి, శివలింగం జగన్ నాయక్, విజయభాస్కర్, మహేష్ పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత



బాధితుడికి ఫోన్ అందిస్తున్న ఎస్సై ప్రసాద్

టేకుమట్ల: మండలంలోని గర్మిళ్లపల్లి గ్రామానికి చెందిన గందం రాజశేఖర్ ఇటీవల సెల్‌ఫోన్‌ను పోగొట్టుకుని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో సెల్‌ఫోన్‌ను కనుగొని శుక్రవారం బాధితుడికి ఎస్సై ప్రసాద్ అందజేశారు. ఎవరైన ఫోన్‌ను పోగొట్టుకుంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్ టీం ఇన్‌చార్జ్ ప్రవంతి, ఏఎస్సై మధూకర్, రైటర్ మధూకర్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సమీక్ష చేస్తున్న జాతీయ కమిషన్ సభ్యులు

భూపాలపల్లి అర్బన్: భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని జాతీయ షెడ్యూల్ తెగల సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ అధికారులను ఆదేశించారు. ఏరియా జీఎం కార్యాలయంలో ఏరియా జీఎం హబీబ్‌హుస్సేన్, అధికారులతో శుక్రవారం సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి జా తీయ కమిషన్ సభ్యుడు సింగరేణి గిరిజన ఉద్యోగుల సమస్యలు, రిజర్వేషన్ల అమలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికులకు రావాల్సిన రిజర్వేషర్లు, బెనిఫిట్స్‌లతో ఎటువంటి ఆటంకం లేకుండా చూడాలని, ప్రమోషన్లు ఆలస్యం చేయకుండా త్వరగా ఇచ్చేలా చుడాలని ఆదేశించారు. ఎస్‌వోటూ జీఎం కవీంద్ర, అధికార ప్రతినిధి తుకారం, గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు కృష్ణయ్య, నాగేశ్వర్‌రావు, భాస్కర్‌రావు, రమేష్, కర్ణ, అధికారులు శ్యామ్‌ప్రసాద్, రమేష్, మోహన్, శంకర్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం



ప్రియాంక

గోవిందరావుపేట: మతిస్థిమితం సరిగా లేని మహిళ అదృశ్యమైన సంఘటన పస్రా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పస్రా ఎస్సై కమలాకర్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఎట్టి సారయ్య చిన్న కూతురు ప్రియాంకకు(26) పది సంవత్సరాలుగా మతిస్థిమితం సరిగా ఉండటం లేదు. కాగా సారయ్య బుధవారం పని మీద పస్రాకు వెళ్లగా అతడి కోసం అని ఇంట్లో ఎవరికి చెప్పకుండా పస్రాకి వచ్చిన ప్రియాంక తిరిగి ఇంటికి ఎలా వెళ్లాలో తెలియక ఏటో వెళ్లిపోయింది. ఎంత వెతికిన కూడా కనపడలేదు. దీంతో శుక్రవారం బాధితురాలి అక్క ఎట్టి పూలమ్మ పస్రా పోలీస్‌స్టేషన్‌లో చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై ఎస్సై తెలిపారు. ప్రియాంక ఆచూకి ఎవరికైనా తెలిస్తే 87126 70086 నంబర్‌కి సమాచారం అందించగలరని తెలిపారు.

సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక కీలకం



మాట్లాడుతున్న రమేశ్

నర్సంపేట : కౌలు రైతుల సంక్షేమం కోసం సమగ్ర వ్యవసాయ రుణ ప్రణాళిక తయారు చేయడం కీలకమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ స్పష్టం చేశారు. పట్టణంలోని ఓంకార్ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షుడు వసుకుల మట్టయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశానికి అతిథిగా రమేశ్ హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో ఖరీఫ్ పనులు ప్రారంభమై రైతులు విత్తనాలు విత్తడానికి సిద్ధమవుతున్నా ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం, వ్యవసాయ శాఖ రైతులకు విత్తనాలు, ఎరువులు, రుణాలు, యంత్రాలు సమకూర్చలేదని విమర్శించారు. మరోవైపు విత్తన కంపెనీల యజమాన్యాలు, వ్యాపారులు, దళారులు కుమ్మక్కై రైతుల విత్తన అవసరాలను ఆసరా చేసుకుని ప్రభుత్వ ధరకు మించి వసూలు చేస్తూ విత్తనాలు విక్రయిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం, అధికారులు రైతులకు విత్తనాలు సరఫరా చేయడంలో దృష్టి పెట్టడం లేదన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి ఏ పంట వేయాలో రైతులకు అవగాహన కల్పించడంలోనూ వ్యవసాయ శాఖ శ్రద్ధ చూపించడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. రైతులకు బ్యాంకులో స్కూల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చేలా బ్యాంకులకు దిశానిర్దేశం చేయాల్సి ఉందన్నారు. కౌలు రైతులు పంట రుణాలు, ప్రభుత్వ పథకాలు వర్తించక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. సమగ్ర భూసర్వే నిర్వహించి రైతుల ఆధీనంలోని భూములను రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలన్నారు. అక్రమణకు గురైన ప్రభుత్వ, చెరువు శిఖం భూములను గుర్తించి రక్షించాలని, రైతుల సమస్యల పరిష్కారం కోసం సమగ్ర వ్యవసాయ పంటల రుణ ప్రణాళిక తక్షణమే ప్రకటించాలని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. సమావేశంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, కుసుంబ బాబురావు, మహ్మద్ ఇస్మాయిల్, మోహన్, మానయ్య, వెంకటయ్య, కిషన్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

‘హరితహారం’ అగ్గిపాలు



రామకిష్టాపూర్(టి)-చిట్యాల ప్రధాన రోడ్డులో దగ్ధమైన మొక్కలు



శాంతినగర్ శివారులో..

- దగ్ధమవుతున్న మొక్కలు
- పట్టించుకోని అధికారులు

టేకుమట్ల: పల్లెల్లో, పట్టణాల్లో పచ్చదనం వెల్లువిరిసేలా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం హరితహారం. కాని నాటిన మొక్కలు పూర్తి స్థాయిలో ఎక్కడా కనిపించడం లేదు. ముఖ్యంగా రోడ్లకు ఇరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు రైతుల చేతుల్లో దగ్ధమవుతున్నాయి. రోడ్లకు ఇరువైపులా ఉన్న రైతులు చెత్తకు నిప్పు పెట్టడంతో చెత్తతో పాటు మొక్కలు పూర్తిగా దగ్ధం కావడంతో ప్రతీ యేటా నాటిన చోటే నూతనంగా మొక్కలను నాటుతూ లెక్కల్లో చూపిస్తున్నారు. లెక్కల్లో ఉన్న మొక్కలు, భౌతికంగా ఉన్న మొక్కలకు వ్యత్యాసం చెప్పలేనంతగా ఉన్నా అధికారులు మొక్కుబడిగా హరితహారాన్ని కొనసాగిస్తున్నారు.

నిధులు దుర్వినియోగం....

హరితహారంలో భాగంగా ప్రతీ సంవత్సరం గ్రామ పంచాయతీకి కేటాయించిన నర్సరీల ద్వారా వేల సంఖ్యలో మొక్కలను పెంచుతున్నారు. నర్సరీల్లో పెంచిన మొక్కలను మొక్కుబడిగా ప్రజలకు అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారు. మరికొన్ని మొక్కలను ప్రైవేటు నర్సరీల నుంచి కొనుగోలు చేసి అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కల సంరక్షణలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారు. అవెన్యూ ప్లాంటేషన్, మల్టీలేయర్‌లో ప్రధాన రోడ్ల వెంట నాటిన మొక్కల సంరక్షణలో అధికారులు రైతులకు అవగాహన కల్పించకపోవడంతో చెత్తతో పాటు నాటిన మొక్కలను తగలబెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి హరితహారంలో నాటిన ప్రతీ మొక్కలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

జరిమానా విధించాలి



హరితహరంలో భాగంగా అవెన్యూ ప్లాంటేషన్‌లో నాటిన మొక్కలు రైతుల పంట పొలాలకు అనుకుని ఉన్న చోట చెత్తను, పిచ్చి మొక్కలను కాల్చుతున్న క్రమంలో చెట్లు కూడా దగ్ధమతున్నాయి. ప్రధాన రోడ్ల వెంట ఉన్న రైతులకు మార్చి మాసం నుంచి మే వరకు అవగాహన కల్పిస్తూ, నిబంధనలు అతిక్రమించిన వారికి జరిమానాలు విధిస్తే అవెన్యూ ప్లాంటేషన్‌లను కొంత వరకైనా జీరక్షించవచ్చు. అందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలి.

- బట్టల మొగిలి, గుమ్మడవెల్లి

అవగాహన కల్పిస్తున్నాం..



ప్రధాన రోడ్డుకిరువైపులా నాటిన అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను ఎవరైనా దగ్ధం చేస్తే దానికి పూర్తి బాధ్యత వారిదే. దగ్ధం చేసిన వారిచేతనే మళ్లీ మొక్కలను నాటిస్తాం. అలా చెట్లను దగ్ధం చేయకుండా రైతులకు వ్యవసాయ శాఖ అధికారులచే అవగాహన కల్పిస్తున్నాం.

- అనిత, ఎంపీడీఓ టేకుమట్ల

బియ్యం అందజేత



బియ్యం అందజేస్తున్న రాజేశ్వర్‌రావు

మొగుళ్లపల్లి: మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన నాంపెల్లి రమా ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో బాధిత కుటుంబానికి పీఆర్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం 25 కేజీల బియ్యాన్ని వైస్ ఎంపీపీ పోల్నేని రాజేశ్వర్‌రావు అందజేశారు. ఫౌండేషన్ సభ్యులు గాలి సుధాకర్, వెల్లండి చంద్రమౌళి, నామని శ్రీనివాస్, బాల్త రమేష్, మొత్కురి లింగమూర్తి, కీర్తి జాషువా, సందీప్ తదితరులు పాల్గొన్నారు .